## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

సీసీసీ నస్పూర్, డిసెంబర్ 13: నస్పూర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో గొడిసెల సాయిచరణ్ (19) అనే యువకుడు మృతిచెందినట్లు ఎస్ఐ సంతోశ్ తెలిపారు. శ్రీరాంపూర్‌కు చెందిన సాయి చరణ్, బానోత్ సిద్ధార్ధ్ అనే యువకులు మంగళ వారం ద్విచక్ర వాహనంపై మంచిర్యాలకు వెళ్లా రు. సాయంత్రం తిరిగి శ్రీరాంపూర్‌కు వస్తున్న క్రమంలో నస్పూర్ గేట్ వద్దకు రాగానే ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్‌టెక్ చేయ బోయి డివైడర్‌ను ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని వెంటనే అంబు లెన్స్‌లో మంచిర్యాల ప్రభుత్వ దవాఖాన కు తరలించారు. సాయిచరణ్ పరిస్థితి విషమంగా ఉండడంతో కరీంనగర్‌కు తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. తీవ్రంగా గాయపడ్డ బానోత్ సిద్ధార్థ్ మంచిర్యాలలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్నట్లు చెప్పారు. ఈ మేరకు కేసు నమో దు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# కుష్టు నిర్మూలనకు కృషి చేయాలి

నిర్మల్ చైన్‌గేట్, డిసెంబర్,13: కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయ లని జిల్లా వైద్యాధికారి ధన్‌రాజ్ అన్నారు. జిల్లా వైద్యాధి కారి కార్యాలయంలో బుధ వారం కుష్టుపై లెప్రా సొసైటీ ఆధ్వర్యంలో నోడల్ సూపర్‌వైజర్లకు, డాటా ఎంట్రీ ఆపరేట ర్లకు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన మా ట్లా డుతూ, కుష్టు వ్యాధి మైక్రో బాక్టీరియా లెప్ర అనే సూక్ష్మ క్రిమి ద్వారా సం క్రమిస్తుందన్నారు. ఈ వ్యాధి చాలా నెమ్మది గా పెరిగి వ్యాధి లక్షణాలు బహిర్గతం కావడా నికి సగటున 3 ఏళ్లు పడుతుం దన్నారు. కుష్టుపై నిరంతరం నిఘా పెట్టి వ్యాధి లక్షణాలున్న వారిని వెంటనే గుర్తించి పరీక్షలు నిర్వహించి వ్యాధి గ్రస్తులను గుర్తించాల న్నారు. వ్యాధి లక్షణాలపై, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి రాష్ట్ర రిసోర్స్ పర్సన్ నర్సింహస్వామి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో రాజేందర్, కార్యక్రమ నిర్వహ ణ అధికారి డా. రవిందర్‌రెడ్డి, డిప్యూటీ జిల్లా మీడియా విస్తరణ అధికారి రవిందర్, డీపీ ఎంవోలు రాజేశ్వర్, వినోద్, గంగన్న, ఫిజియోథె రఫిస్ట్ కిషన్‌రావు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, నోడల్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి ధన్‌రాజ్

నమస్తే తెలంగాణ
CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1)
శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబికేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

# రోడ్డునపడ్డం

- ప్రభుత్వమే ఆదుకోవాలి
- ఆటో డ్రైవర్ల డిమాండ్
- జన్నారం, ముథోల్‌లో నిరసన


ముథోల్ : నయాబాది చౌరస్తాలో ధర్నా చేస్తున్న ఆటో యూనియన్ సభ్యులు

జన్నారం, డిసెంబర్ 13 : మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించడాన్ని రద్దు చేయాలని కోరుతూ మండల కేంద్రంలో మండల ఆటో, టాటా ఏసీ,జీప్ డ్రైవర్ల యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక ఆటో స్టాండ్ వద్ద ప్రధాన రోడ్ పక్కన ఆటోలను నిలిపి యూనియన్ నాయకులు మోకాళ్లపై నిలుచొని నిరసన తెలిపారు. ఈసందర్భంగా అధ్యక్షుడు నసిరోద్దిన్,షేక్ బాబాలు మాట్లాడారు. మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం వలన ఆటోల్లో ప్రయాణికులు ఎవరు ఎక్క క పోవడంతో తాము ఆర్థికంగా నష్ట పోతున్నామన్నారు. రాష్ట్ర ప్రభు త్వ వెంటనే స్పందించి తమకు తగిన న్యాయం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రభుదాస్, మొగిళి,రాజన్న, శంకర్, చాంద్‌పాషా,లక్ష్మన్ ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

**• ప్రభుత్వం ఆదుకోవాలి**

ముథోల్, డిసెంబర్, 13: ముథోల్ ప్రభుత్వం మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించడంతో తాము రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని ఆటో యూనియన్ సభ్యులు పేర్కొన్నారు. బుధవారం ముథోల్‌లోని నయాబాది చౌరస్తాలో ముథోల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఆటోల్లో ఎక్కువగా ప్రయాణించేది మహిళలేనని ప్రభుత్వం ఉచిత ప్రయాణం కల్పించడంతో తాము ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొవాల్సిన దుస్థితి నెలకొందని ఆవే దన వ్యక్తం చేశారు. ఆటోలు నడిపి బతికే మాకు ఇదో చావు దెబ్బ లాంటిదన్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు తదితరులు ఉన్నారు.


వేలం నిర్వహిస్తున్న ఆలయ అధికారులు

## ఆలయానికి భారీగా ఆదాయం

**• వేలం పాటలో రూ. 2.5 కోట్ల ఆదాయం**

బాసర, డిసెంబర్ 13 : దేవస్థానానికి సంబంధించిన వివిధ దుకాణ సముదాయలను బుధవారం వేలం పాట నిర్వహించగా ఆలయానికి భారీ ఆదాయం వచ్చినట్లుగా ఆలయ ఈవో విజయరామారావు తెలిపారు. ఆల యానికి సంబంధించి పలు వ్యాపారాలను వేలం పాట నిర్వహించారు. అందులో అమ్మవారికి సమర్పించిన చీరలు అమ్ముకునే హక్కు రూ. 66,66,666 , ఆలయ ప్రాంగణంలో పూజా సామగ్రి షాప్ నం. 1కు రూ. 40,50,999, షాప్ నం. 2కు 35,11,111, శ్రీ వ్యాస మందిరం వద్ద కూల్ పాయింట్ దుకాణానికి రూ. 7,89,000, వెయ్యి రూపాయల అక్ష రాభ్యాస మండపంలో భక్తుల ఫొటోలు తీసుకునే హక్కుకు రూ. 35, 51,000, రూ. 150 అక్షరాభ్యాస మండపంలో భక్తుల ఫొటోలు తీసు కునే హక్కుకు రూ. 33,56,000, గోదావరి నది వద్ద ఫొటోల హక్కుకు రూ. 2,50,000, లక్ష్మి సదనం వెనుక షాప్ నం. 2కి రూ. 12,51,999 ,భక్తులు సెల్‌ఫోన్, కెమెరాల భద్రపర్చుకొను హక్కుకు రూ. 16,61,000 లతో వేలం పాటలో ఆదాయం సమకూరిందని మొత్తం మీద పైన తెలిపిన తొమ్మిదింటికి వేలం నిర్వహించగా రూ. 2,50,08,777 ఆదాయం సమ కూరినట్లుగా తెలిపారు. వీటిని సంవత్సరం కాలపరిమితితో వేలం నిర్వ హించామన్నారు. మిగతా వాటిని వేలం తేదీలను మరల తెలుపుతామని ఆలయ ఈవో పేర్కొన్నారు.

# విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

వాంకిడి,డిసెంబర్13 : విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండ లంలోని కేజీబీవీ పాఠశాలలో టీవీఎస్ యూటీఎఫ్ సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కేజీబీవీ. ఆశ్రమ పాఠశాల సీఆర్టీలకు పాఠశాల సిబ్బందికి సమానంగా వేతనాలు ఇవ్వడంతో పాటు హెల్త్ కార్డులను మంజూరు చేయాలని కోరారు. గతంలో పీఆర్సీలో నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం జరిగేలా నూతనంగా పీఆర్సీ కమిటీ ప్రకటించాలని.అలాగే పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు దాదాజీ,హరీశ్, సాయి, లక్ష్మణ్, హన్మంతరావు, సంతోశ్.పురోషోత్తం తదితరులు ఉన్నారు.

## సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి


రెబ్బెనలో పరికరాలు పరిశీలిస్తున్న జిల్లా అధికారి సతీశ్

రెబ్బెన, డిసెంబర్ 13: 108, 102 సిబ్బంది ఎల్లవేళల అప్రమత్తంగా ఉండాలని 108, 102 అంబులెన్స్‌ల జిల్లా ఆధికారి సతీశ్ అన్నారు. మండల కేంద్రంలోని 108, 102 అంబులెన్స్ లను బుధవారం పరిశీలిం చారు. అంబులెన్స్‌లోని మెడికల్ కిట్స్, రికార్డులు పరిశీలించిన అనంతరం మాట్లాడారు. సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉండి రోగులకు సకాలంలో వైద్యం అందేవిధంగా కృషి చేయాలని సూచించారు. కేసుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినా, 108 అంబులెన్స్ ఘటనా స్థలానికి చేరుకో వడంలో జాప్యం చేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో ఈఎంటీలు శ్రీకాంత్, పరుశురాం, ప్రశాంత్, నరేశ్, పైలెట్లు సంతో శ్, తిరుపతి, వాసుదేవ్, సంపత్, నానయ్యలతో పాటు పలువురు ఉన్నారు.

# లెక్చరర్ నాగరాజుపై విచారణ

బెజ్జూర్, డిసెంబర్ 13 : మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గణిత లెక్చరర్ కలవేణి నాగరాజుపై విచారణ కొన సాగుతున్నట్లు డీఐఈవో శంకర్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయ న మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజయ్యను నాగరాజు వివరాల ను అడిగి తెలుసుకున్నారు. కాగా నాగరాజు ఫేక్ పీజీ సర్టిఫికెట్‌తో గత 12 సంవత్సరా లుగా లెక్చరర్‌గా కొనసాగడంపై ఇంటర్ బోర్డు కమిషన్ గుర్తించడంతో వారి ఆదేశాలతో బెజ్జూర్ ప్రిన్సిపాల్ అత నిపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నాగరా జుపై కేసు నమోదైన విషయం తెలిసిందే. విచారణ అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారి తెలిపారు. అనం తరం ఆయన మండల కేంద్రంలోని కస్తూ ర్బా గాంధీ గురుకుల విద్యాలయాన్ని సంద ర్శించారు. ఇంటర్ విద్యార్థుల అడ్మిషన్‌లను పరిశీలించారు.


లెక్చరర్ నాగరాజు వివరాలు తెలుసుకుంటున్న డీఐఈవో శంకర్